batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

16 నవంబర్ 2026
సోమవారం

తాజా వార్తల సద్దిమూట

కొండకేగిన నింబచల లక్ష్మీనృసింహుడు

- గ్రామాలయం నుండి నింబచలం వరకు పల్లకిలో ఉత్సవమూర్తుల ఊరేగింపు
- మంగళవాయిద్యాలు, మంగళహారతులు, బోనాలతో రోడల్లా స్వామి ఉత్సవమూర్థలకు భక్తుల హరతులు
- నేటి నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



2 లో



బీఆర్ఎస్ రైతు గర్జన ఉత్తదేనా..?

నేతల మధ్య సమన్వయ లోపమా ?

2 లో

టీఆర్ఎస్ చీఫ్ కవిత టార్గెట్ చేస్తుందనే భయమా?

భారత రాష్ట్ర సమితికి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఇప్పట్లో కలిసి వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ కార్యక్రమాలకు ముహూర్తాలు కుదరడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండే సీట్లకు పరిమితమైన, రెండు పార్లమెంట్ సెగ్మెంట్ లలో సున్నాకే రిజర్వు అయిన బీఆర్ఎస్ లీడర్లలో మాత్రం ఐక్యతారాగం కనిపించడం లేదు.ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లోనూ ఏ మాత్రం సత్తా చూపించని బీఆర్ఎస్ పార్టీ జిల్లాలో ప్రజా సమస్యలపై, రైతుల సమస్యలపై పోరాడేందుకు ఏకతాటిపైకి రావడం లేదని చెప్పాలి.

– నిజామాబాద్, బతుకమ్మ



2 లో

ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన

సీఎం రేవంత్ రెడ్డి

ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, ఖేలో ఇండియా గేమ్స్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఆదివారం న్యూఢిల్లీలో నరేంద్రమోడిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ఎల్ నినో ప్రభావంతో తీవ్ర కరువులో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకునేందుకు రూ.30 కోట్ల నిధులు విడుదల చేయాలని కోరారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ

సజ్జనార్‌పై సీబీఐ విచారణ జరపాలి..!

రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ

పోలీసు కమిషనర్ సజ్జనార్‌పై సీబీఐ విచారణ జరపాలని గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సజ్జనార్ కమిషనర్‌గా ఉన్నప్పుడు అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయని?వెంటనే సీబీఐ, జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలని ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖలో పేర్కొన్నారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ



సహకార వారోత్సవాలకు మంగళం...

- జెండా ఆవిష్కరణకు కూడా నోచుకోని సహకార సంఘం..
- సహకార సంఘంలో

ప్రతి ఏడాది నవంబర్ 14న ఘనంగా జరిగే సహకార సంఘ వారోత్సవాలు ఈసారి రుద్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద కనీసం జెండా ఆవిష్కరణకు కూడా నోచుకోలేదు.

– రుద్రూర్, బతుకమ్మ




2 లో

భర్తకు గొంతుకి ఉరివేసి

హత్య చేసిన భార్య..!

ప్రియుడితో కలిసి ఘాతుకం





2 లో

భర్తను భార్య ప్రియుడితో కలిసి మట్టుబెట్టింది.ఈ సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది. నగరంలోని అశోక్ నగర్ కు చెందిన సజ్జాద్ఖాన్, పర్వీనా బేగం భార్య భర్తలు. వారిద్దరికి ముగ్గురు కొడు కులు, ఒక కూతు రుఉన్నారు. పర్వీనా బేగం కు మన్సూర్ అనే వ్యక్తి తో వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయంలోభార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి.

– నిజామాబాద్ క్రైం,బతుకమ్మ

బీఆర్ఎస్ రైతుగర్జన రద్దు

చాలా రోజుల తర్వాత ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతుగర్జన సభ ఈ నెల 19న జరుగాల్సి ఉండగా అర్ధాంతరంగా రద్దు చేశారు. ఈ నెల 11న ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రైతుగర్జన సభకు వెళ్తుండగానే ఇందూర్ జిల్లాలో జరుగాల్సిన సభను రద్దు చేసినట్లు ప్రకటించినట్లు తెలిసింది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జిల్లాలో అడుగుపెట్టింది లేదు. కేటీఆర్ వచ్చినా బాన్సువాడ, బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పరిమితమయ్యారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఒకసారి కార్నర్ మీటింగ్, మరోసారి బీఆర్ఎస్ కార్యకర్త పరామర్శకే చివరిసారి వచ్చి వెళ్లారు. అడపాదడపా ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు కామారెడ్డి, ఇందల్వాయి, ఆర్మూర్, బాల్కొండలలో కేటీఆర్ స్వాగతం చెప్పడానికి బీఆర్ఎస్ నాయకులు పరిమితమయ్యారు. కనీసం బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు అందుకుని జిల్లాలో నిరసన కార్యక్రమాలను నిర్వహించిన దాఖలాలు లేవు. సెకండ్ క్యాడర్ కు దానిని అప్పగించి చోద్యం చూస్తున్నారన్న వాదనలు లేకపోలేదు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో పసుపు, వరి, పత్తి రైతులు సాగునీటి కష్టాలతో పాటు మద్దతు ధర కోసం అగచాట్లు పడుతుంటే ఎక్కడ కూడా బీఆర్ఎస్ నాయకులు నిలదీసిన పాపాన పోలేదు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాత్రం తన నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలకు ఎమ్మెల్యే హోదాలో తిరుగుతున్నారని చెప్పాలి. మిగిలిన నేతలు హైదరాబాద్ లో ఉంటూ అడపాదడపా కార్యక్రమాలకు హాజరవుతున్నారని, కార్యకర్తలకు కూడా దూరంగా ఉన్నారని వాదనలు లేకపోలేదు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి జిల్లాను క్లీన్ స్వీప్ చేసిన విషయం తెల్సిందే. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మొదలుకుని మున్సిపల్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, మేయర్, పంచాయితీ పదవులన్నీ బీఆర్ఎస్సే కైవసం చేసుకుంది. కానీ పదేళ్ళకే ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను ప్రజలు తిరస్కరించారు. ప్రజల్లో ప్రభుత్వం ఎమ్మెల్యేల పట్ల ఉన్న వ్యతిరేక పవనాలు వీయడంతో వారు ఓటమి చెందాల్సి వచ్చింది. ఇద్దరు ఎమ్మెల్యేలకు గాను పోచారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడంతో ఉమ్మడి జిల్లాలో వేముల ప్రశాంత్ రెడ్డి ఒక్కరే పెద్ద దిక్కుగా మారారు. అదే సమయంలో నిజామాబాద్ జిల్లా నుంచి బీఆర్ ఎస్ రాజకీయాలను శాసించిన మాజీ సీఎం కేసీఆర్ తనయ కవిత టీఆర్ ఎస్ పేరిట సొంత కుంపటి పెట్టుకోవడం ఆ పార్టీకి కంట్లో నలుసులా మారింది. కేసీఆర్ మినహా మిగిలిన నాయకులకు కవిత టార్గెట్ చేయడం బీఆర్ఎస్ నాయకులకు ఏ మాత్రం రుచించడం లేదు. కవిత వరుస పెట్టి నిరసన కార్యక్రమాలతో పాటు ప్రజా కార్యక్రమాలతో దూసుకుపోతుంటే ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు మాత్రం కేటీఆర్, కేసీఆర్ లను రప్పించి సభ పెట్టేందుకు ధైర్యం చేయడం లేదనే వాదనలున్నాయి. కవిత కారణంగానే ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ కార్యక్రమాలు జరుగడం లేదని సోషల్ మీడియాలో పోస్టులు సైతం బీఆర్ఎస్ నాయకులు పోస్టులు పెట్టడం గమనార్హం. ఉమ్మడి జిల్లాలో ఇప్పట్లో కేటీఆర్ సమావేశాలు జరుగవని అయితే గీయితే కేసీఆర్ ను రప్పించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

తనిష్క్ నగల దోపిడీ కేసులో బిగ్ ట్విస్ట్

యూట్యూబర్, ఇన్‌ఫ్లుయెన్సర్ మీనాక్షి నాచియార్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

చోరీ చేసిన బంగారు ఆభరణాలను దాచిపెట్టడంలో సహకరించారన్న ఆరోపణలతో మీనాక్షి అరెస్ట్

చోరీకి ప్రధాన సూత్రధారి అయిన యూట్యూబర్ నిషాంత్ పరారీ

నిందితుల నుంచి ఇప్పటివరకూ 5 నుంచి 6 కిలోల బంగారు ఆభరణాలు స్వాధీనం



వెబ్ డెస్క్, బతుకమ్మ :తమిళనాడులోని మదురై తనిష్క్ షోరూమ్‌లో రూ. 15 కోట్ల గోల్డ్ రాబరీ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితు డైన యూట్యూబర్ నిశాంత్ తండ్రి సురేష్, గర్ల్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మీనాక్షిని శనివారం (నవంబర్ 14) పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు నిశాంత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడి ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేక బలగాలు ఏర్పాటు చేసి గాలిస్తు న్నారు. పోలీసులు ఇప్పటివరకు సుమారు 5 కిలోల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దోపిడీకి నిషాంత్ తన ద్విచక్ర వాహనాన్ని ఉపయోగించు కోవడానికి మీనా క్షి సహకరించిదని.. అలాగే, చోరీ చేసిన నగలను తరలిం చడానికి తండ్రి సురేశ్ సాయం చేసినట్లు పోలీసుల ప్రాథ మిక విచారణలో తేలింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈ నేరానికి పాల్పడినట్లు వీరిద్దరూ విచారణలో అంగీక రించినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. సురేష్, మీనాక్షి ఇద్దరూ దోపిడీలో తమ ప్రమేయాన్ని విచారణలో అంగీక రించినట్లు తెలిపారు. షోరూమ్‌లో నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ షాఫ్ట్ మార్గం ద్వారా నిందితుడు లోపలికి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. సీసీటీవీ ఫుటేజీలో నిందితుడి శరీ రంపై కనిపించిన టాటూ, అలాగే ఘటన తర్వాత తిరుప్పత్తై ప్రాంతం నుంచి మీనాక్షికి చేసిన ఫోన్ కాల్ ఆధారంగా పోలీసులు నిందితులను ట్రేస్ చేశారు.

అసలేం జరిగిందంటే..?

తమిళనాడులోని మధురై తనిష్క్ జ్యువెలరీ షోరూంలో భారీ చోరీ జరిగింది. దాదాపు 42 కేజీల బంగారు ఆభర ణాలను దొంగలు దోచేశారు. 2026, నవంబర్ 11న మదురై బైపాస్ రోడ్డులో ఉన్న తనిష్క్ షోరూంలో ఈ భారీ దోపిడీ జరిగింది. రాత్రి వేళ ముసుగు ధరించిన గుర్తు తెలియని వ్యక్తి సెక్యూరిటీ కళ్లు గప్పి షోరూమ్‌లోకి ప్రవే శించి, సుమారు 42 కిలోల బంగారు ఆభరణాలను అప హరించుకుపోయినట్లు సమాచారం.ఎస్.ఎస్. కాలనీ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఫోరెన్సిక్ టీం.. షోరూమ్ ఉద్యోగుల వేలిముద్రలను సేకరిస్తూ, అక్కడ దొ రికిన ఇతర ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉద్యో గులు రోజూలానే గురువారం ఉదయం కూడా షోరూ మ్‌ను ఓపెన్ చేసిన తర్వాత ఈ భారీ దోపిడీ ఉదంతం వెలుగులోకి వచ్చింది. దీపావళికి ముందు.. కేవలం 15 రోజుల క్రితమే ఈ అవుట్‌లెట్‌ను ప్రారంభించారు. షో రూమ్ వెనుక గోడ, తలుపులు పగలగొట్టి దొంగలు లోపలికి ప్రవేశించినట్లు ప్రాథమిక విచారణలో తెలుస్తోంది. మదురై నగర పోలీస్ కమిషనర్ ఎస్. రాజేంద్రన్, డిప్యూటీ కమిషనర్లు ఏజీ ఇనిగో దివ్యాన్, ఎస్. వనితలతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

సహకార వారోత్సవాలకు మంగళం...

సంఘం పాలకవర్గం నిర్లక్ష్యంతో వారోత్సవాలు మరుగున పడ్డాయని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. నవంబర్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా సహకార వారోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ. గతంలో ఇదే సంఘం వద్ద జెండా ఆవిష్కరణ, రైతులకు అవగాహన సదస్సులు ఘనంగా జరిగాయి. కానీ ఈసారి సంఘం కార్యాలయం వద్ద బోసిపోయిన జెండా స్తంభం రైతులను నిరాశకు గురిచేశాయి.

– పాలకవర్గం నిర్లక్ష్యమే కారణమా?..

సంఘం పాలకవర్గం సొంత పనుల్లో, రాజకీయాల్లో మునిగిపోయి రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సభ్యులు మండిపడు తున్నారు. వారోత్సవాలు నిర్వహించాలనే కనీస స్పృహ కూడా లేకపోవడం సిగ్గుచేటని విమర్శి స్తున్నారు. జిల్లా సహకార శాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు అంటున్నారు. సహకార సంఘం అంటే రైతుల గుండెకాయ లాంటిది. అలాంటి సంఘంలో వారోత్సవాలు కూడా చేయలేని పరిస్థితికి తీసుకురావడం పాలకవర్గ వైఫల్యానికి నిదర్శనం" అని రైతులు, సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై సహకార సంఘం సెక్రటరీ గంగాధర్ కు చరవాణిలో వివరణ కోరగా, స్పందించలేదు.

భర్తకు గొంతుకి ఉరివేసి హత్య చేసిన భార్య..!

శనివారం అర్ధరాత్రి అదే విషయంలో భార్య తోసజ్జద్ ఖాన్ (40) గొడవపడ్డారు. ప్రియుడు మన్సూర్ ను రప్పిం చిన పర్వానా భర్తగొం తుకి ఉరి బిగించి హత్య చేసింది. ఆది వారం ఉదయం సజ్జ ద్ మరణంపై సందే హలతో పోలీసుల కుఫిర్యాదు రావ డంతో ఈ విషయం బహిర్గతం అయింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అలాగే తుమ్మడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణం కోసం బ్యారేజ్ ఎత్తు పెంపుదలకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, ఖేలో ఇండియా గేమ్స్ పై ప్రధానమంత్రితో చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర క్రీడా, యువజ వ్యవహారాల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి లు పాల్గొన్నారు.

కొండకేగిన నింబచల లక్ష్మీనృసింహుడు





భీమ్ గల్, బతుకమ్మ :ప్రతియేట లింబాద్రిగుట్టపై కార్తీకమాసానా నిర్వహించే శ్రీలక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన ఆదివారం గ్రామాలయంలో ఉండే స్వామి వారి ఉత్సవమూర్తులను అర్చకులు పల్లకిలో ఉంచి లింబాద్రిగుట్టకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ముందుగా స్వామి వారికి గ్రామాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన అర్చకులు శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఉత్సవమూర్తులను స్వామి వారి కోసం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచారు. బజాభజన్త్రీలు, మంగళ వాయిద్యాలు, దప్పుల మధ్య, సుహాసినుల వండలాది మంగళహారతులతో భీమ్ గల్ పురవీదుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. పురానిపేట్ గ్రామం గుండా ఊరేగింపుగా స్వామివారిని ఊరేగించారు. పల్లకిలో ఊరేగింపుగా వెళ్తున్న ఈ ప్రాంత భక్తుల కొంగు బంగారమైన శ్రీనింబచల లక్ష్మీనృసింహుని అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు కొట్టి, మంగళ హరతులు ఇస్తూ స్వామిని ఆహ్వానించారు. గ్రామాలయం నుండి సాయంత్రం బయలుదేరిన స్వామి ఊరేగింపు వెంట వేలాది భక్తులు స్వామి సంకీర్తన చేసుకొంటూ పాదయాత్రన లింబాద్రిగుట్టకు వెళ్లారు. రాత్రి స్వామి ఉత్సవమూర్తులు నింబచాలానికి చేరుకొన్నాయి. స్వామి ఉత్సవమూర్తులు కొండ కేగడంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి.

భూముల రీసర్వే ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలి

భూ హద్దులు, రికార్డుల వివరాలను పక్కాగా నమోదు చేయాలి

అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు

బాచన్ పల్లిలో రీ సర్వే ప్రక్రియ పరిశీలన





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించి నిర్దీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆదివారం భీంగల్ మండలం బాచన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న రీసర్వే పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీసర్వేలో భాగంగా భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం??భూ విస్తీర్ణాన్ని కొలవడం??సంబంధిత భూ రికార్డులతో వివరాలను సరిపోల్చడం తదితర ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. రీసర్వే సమయంలో ప్రతీ భూమికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ యజమానుల వివరాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం,హద్దులు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలను సంబంధిత రికార్డులతో సరి చూసుకోవాలని అన్నారు. భూ యజమానులకు ముందస్తు సమాచారం అందిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని, భూముల హద్దులు, విస్తీర్ణంపై వారికి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించి వెంటదివేంట పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులు మరింత కచ్చితత్వంతో అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్‌లో భూ వివాదాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ రీసర్వే పనులను వేగవంతం చేయాలని, ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. రీసర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనసాగేలా చూడాలని తహసీల్దార్ ను ఆదేశించారు.రీ సర్వే కోసం వినియోగిస్తున్న రోవర్ మెషిన్లను మరిన్ని జిల్లాకు తెప్పిస్తున్నామని, వీటిని వినియోగిస్తూ అదనపు బృందాలను ఏర్పాటు చేసి సకాలంలో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని,ఉత్తమ పనితీరు కనబర్చే సర్వేయర్లకు ప్రతి నెల ప్రోత్సాహక బహుమతిగా నగదు పారితోషికాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వీయ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, తహసీల్దార్ కిరణ్, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులున్నారు.

జన ఔషధీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం





యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలి

జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

నిజామాబాద్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలోని గండ్ర క్రికెట్ మైదానంలో రితేష్ పటేల్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన జన ఔషధీ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. వివిధ ప్రాంతా లకు చెందిన క్రికెట్ జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నాయి. ఆర్మూర్‌కు చెందిన సల్లు క్రికెట్ అకాడమీ,కామారెడ్డికి చెందిన ఆర్ సీసీఏ అకాడమీ మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో సల్లు క్రికెట్ అకాడమీ విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతగా నిలిచిన సల్లు క్రికెట్ అకాడమీకి ట్రోఫీతో పాటు జట్టు క్రీడాకారులకు మెడల్స్ అందించారు. ఈ టోర్నమెంట్‌లో ఆద్యంతం నిలకడగా రాణించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కార్తికేయ మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా, ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన లక్ష్మీనివాస్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, విజయం సాధించిన వారు మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని, ఓటమి పాలైన వారు నిరుత్సాహపడకుండా పట్టుదలతో సాధన చేయాలని సూచించారు. యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

జన ఔషధీ సేవలు వినియోగించుకోవాలి

ప్రజలకు నాణ్యమైన మందులను అతి తక్కువ ధరలకు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన ప్రజారోగ్య రంగంలో గొప్ప మార్పు కు నాంది పలికిందని పల్లె గంగారెడ్డి పేర్కొన్నారు. కేవలం ఆరోగ్య రంగానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయ మన్నారు. ప్రజాసేవతో పాటు సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం జన ఔషధీ వేదికగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

రితేష్ పటేల్ కృషి అభినందనీయం

రితేష్ పటేల్ చొరవతో నాలుగు రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని పల్లె గంగారెడ్డి అన్నారు. స్థానిక క్రీడాకారులకు మంచి వేదిక కల్పిస్తూ, వివిధ ప్రాంతాల జట్ల మధ్య పోటీలు నిర్వహించడం ద్వారా యువ ప్రతిభను ప్రోత్సహించడంలో రితేష్ పటేల్ చేస్తున్న కృషి ప్రశంసనీయ మని కొనియాడారు. భవిష్యత్తులో కూడా మరిన్ని క్రీడా,సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన నిర్వాహకులు, క్రీడాకారులు, సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు.

ఘనంగా అన్నపూర్ణ రథం ప్రారంభం



కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి నియోజకవర్గ ప్రజలకు సేవలందించాలనే గొప్ప సంకల్పంతో జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ రథాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తల్లి గడ్డం విజయలక్ష్మి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జీసీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రారంభించిన అన్నపూర్ణ రథం కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పర్యటిస్తూ పేద, నిరుపేద ప్రజలకు ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా, పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే ధ్యేయంగా జీసీఆర్ ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, డిసిసి ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, సబ్బాని కృష్ణ హరి, డిసిసి జనరల్ సెక్రెటరీ జూలూరి సుధాకర్, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు మెహర్ బాబాగౌడ్, కామారెడ్డి మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, సలీం, సుగుణ, చింతల రవీందర్ గౌడ్, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబా, కామారెడ్డి జిల్లా పద్మశాలి అధ్యక్షులు సిరిగాడ లక్ష్మీనారాయణ, రంగ రమేష్ గౌడ్, బండారి శ్రీకాంత్, అరవింద్, ఆబీద్, యూత్ నాయకులు, పండు శ్రీకాంత్ ఆకాష్, నిరంజన్, సేవాదళ్ నియోజకవర్గ మండల అధ్యక్షులు ఉన్నారు.

నేడు కలెక్టరేట్‌లో బాలల ప్రజావాణి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : బాలల హక్కుల వారోత్సవంను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఈ నెల 16న ప్రత్యేకంగా బాలల ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ప్రతి సోమవారం యధావిధిగా కొనసాగే ప్రజావాణితో పాటే 16న బాలల ప్రజావాణి కొనసాగుతుందని అన్నారు. ప్రత్యేక బాలల ప్రజావాణిలో బాలబాలికలు విద్య, వైద్యం, రవాణా, సంక్షేమం తదితర సమస్యలను అర్జీల ద్వారా తెలియజేయవచ్చని సూచించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులచే సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బాలల ప్రజావాణికి వచ్చే పిల్లల సౌకర్యార్థం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయిస్తున్నామని అన్నారు.

గాలి పూర్ గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

తుఫాన్ కార్ , ఆటో ఢీ అన్న మృతి.. తమ్ముడికి గాయాలు

బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తుఫాన్ వాహనం, ఆటో పరస్పరం ఢికోట్టుకున్న సంఘటన కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలం గాలి పూర్ గేట్ ప్రధాన రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. నిజాంసాగర్ వైపు వెళ్తున్న తుఫాన్ వాహనం హైదరాబాద్ నుంచి బాన్సువాడ కు వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాన్సువాడ కు చెందిన ఆటో డ్రైవర్ హుస్సేనీ అక్కడికక్కడే మృతి చెందాడు.ఆటోలో హుస్సేనీతో పాటు ప్రయాణిస్తున్న అతని సోదరుడు అబ్బుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతడిని బాన్సువాడ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హుస్సేనీ హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ ర్యాపిడో సేవలు అందించేవాడు. ఆదివారం సెలవు కావడంతో భార్యపిల్లలను చూసేందుకు హైదరాబాద్ నుంచి బాన్సువాడ కు వస్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం జరిగింది. కుటుంబ సభ్యులను కలిసేందుకు వస్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాన్సువాడ లో విషాద ఛాయలు అలుముకున్నాయి.





లారీ ఢీకొని వ్యక్తి మృతి

మనవడికి స్వల్ప గాయాలు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని 5వ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పీఎఫ్ కార్యాలయం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సిర్పూర్ నివాసి మేదరి లక్ష్మణ్ తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై రిపేర్ చేయించిన టీవీని తీసుకొని తన మనవడు శివానంద్ తో కలిసి సిర్పూర్ వైపు వెళ్తుండగా?లారీ అజాగ్రత్తగా, అతివేగంగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మేదరి లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందగా,ఆయన మనవడికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి లారీ డ్రైవర్ అన్సార్ ఖాన్ పై 5వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా డా.జైపాల్ రెడ్డి ఎన్నిక

కామారెడ్డి, బతుకమ్మ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా కామారెడ్డి జిల్లాకు చెందిన డా.ఎం. జైపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని రాజ్ భవన్ (లోక్ భవన్) లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు శివ ప్రతాప్ శుక్లా ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ ఐఏఎస్ అధ్యక్షతన రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల చైర్మన్లు, స్టేట్ ఎంసి సభ్యులు పాల్గొన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం వారి సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగినది. తదుపరి ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా స్టేట్ ఎంసి సభ్యులు ఆర్మ్డ్ గ్రూప్ సీఈఓ అయిన డా. ఎం. జైపాల్ రెడ్డికి రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా స్థానం దక్కింది. ఈ సందర్భంగా డా. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతానని తెలిపారు. రాబోయే రోజుల్లో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు రెడ్ క్రాస్ ద్వారా మెరుగైన సేవా కార్యక్రమాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా 'సషా ముక్త భారత్' (మత్తు పదార్థాల నిర్మూలన) ఇతర ఆరోగ్య సంబంధిత అవగాహన కార్యక్రమాల్లో సమర్థవంతమైన బృందంతో కలిసి ముందుంటామని పేర్కొన్నారు. తనను ఎన్నిక చేసినందుకు గాను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకి, రాష్ట్ర చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన దాన కిషోర్ కి, రాష్ట్ర సెక్రెటరీ సీఈఓ శ్రీరాములుకి, ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి కమిటీలో స్థానం సంపాదించిన డా. ఎం. జైపాల్ రెడ్డికి కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, కామారెడ్డి ఐఆర్సిఎస్ సభ్యులు డా.బాలు, దత్తాత్రి, ఇతర సభ్యులు, ఆర్మ్డ్ గ్రూప్ అధ్యాపక బృందం, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.





జూదం అడ్డాపై మద్నూర్ పోలీసుల దాడి

9 మంది పట్టివేత

మద్నూర్, బతుకమ్మ : జూదం అడ్డాపై మద్నూర్ పోలీసులు దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై ఆధ్వర్యంలో దాడి చేసి రూ.84,700 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. జూదంపై నిరంతర నిఘా కొనసాగుతుందని, జిల్లాలో పేకాటకు తావులేదని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.



భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఇందూర్ పట్టణంలోని గిరిజన వసతి గృహంలో బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో గిరిజన ఆరాధ్య దైవం, భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా నాయకులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీ ఓం సింగ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం, వారి ఆత్మగౌరవం కోసం బిర్సా ముండా చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో గిరిజన బిడ్డలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కెలుత్ పీర్ సింగ్ నాయక్ చౌహాన్, రాథోడ్ సుందర్ సింగ్ నాయక్, ఉపాధ్యక్షుడు రవి నాయక్, వసతి గృహ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

22న జరిగే ఎర్రన్న సంతాప సభను జయప్రదం చేయండి

ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రజల మనిషి అమరుడు అగ్గు ఎర్రన్న సంతాప సభను ఈనెల 22న ఆదివారం మోపాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని, సంతాప సభకు అధిక సంఖ్యలో రైతు కూలీలు ప్రజలు హాజరుకా వాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్ ఆర్ భవన్ లో ఎర్రన్న సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంతాప సభకు ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య హాజరవుతున్నారని అన్నారు. అగ్గు ఎర్రన్న బతికున్నంత కాలం రైతాంగ ఉద్యమాలలో, ప్రజా ఉద్యమాలలో, పనిచేశారని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయా లని రైతు పంటలకు గిట్టుబాటు ధరలు రావాలని ఎంఎస్పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెం టులో తీసుకురావాలని జరిగిన పోరా టంలో ప్రత్యక్షంగా ఎర్రన్న పాల్గొన్నారు.

రైతులపై ప్రజలపై ముక్కు పిండి కరెంటు చార్జీలను పెంచుతూ అమలు చేయ చూస్తున్న విధానాలను విరమించుకోవాలని పోరాడిన గొప్ప నాయకుడని వారన్నారు. తానున్న ప్రాంతానికి సాగు తాగునీరుకై మధ్యలో ఆగిపోయిన మంచి 21 ప్యాకేజీ పనులకు తగిన నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ఉద్యమిం చిన గొప్ప రైతు నాయకు డు ఎర్రన్న అని భూమయ్య అన్నారు. ఎర్రన్న జరిపిన పోరాటా లను మననం చేసుకొని రాబోయే రోజు ల్లో బలమైన రైతు ఉద్యమ ఉద్య మాలు నిర్మించినప్పుడే ఆయనకు అర్పించే ఘనమైన నివాళులని ఆయన అన్నారు. అందుకని ఈ నెల 22న నిర్వహిం చే సంతాప సభకు ఎర్రన్న అభిమా నులు, శ్రేయోభిలాషులు, ఆత్మీ యులు, బంధువులు, ప్రజలు, అధిక సంఖ్యలో హాజరుకావాలని భూమయ్య కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, డివిజన్ కార్యదర్శి, దేదావత్ బన్సీ, జిల్లా నాయకులు సాయిలు, శ్రీనివాసరెడ్డి, సూర్య విట్టల్,?లక్ష్మణ్ ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో మ్యూల్ అకౌంట్‌ల పేరుతో మోసంచేసిన గ్యాంగ్ అరెస్ట్

డబ్బుల ఆశతో ఖాతాలు అప్పగిస్తే మీకూ చిక్కులు



వెబ్ డెస్క్, బతుకమ్మ :దుబాయ్‌లో ప్రజల బ్యాంక్ (మ్యూల్ అకౌంట్ ల పేరుతో) ఖాతాలను ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్న ఓ వ్యవ స్థీకృత గ్యాంగ్‌ను దుబాయ్ పోలీసులు పట్టుకు న్నారు. ఈ గ్యాంగ్ ముఖ్యంగా డబ్బు అవసరమైన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంది. వారి పేర్లపై బ్యాం క్ ఖాతాలు, డిజిటల్ వాలెట్లు తెరిస్తే డబ్బులు ఇస్తా మని ఆశ చూపించింది. ఖాతాలు తెరిచిన తర్వాత, వాటి లాగిన్ వివరాలు, యాక్సెస్‌ను తమకు అప్పగించాలని వారిని ఒప్పించింది. ఆ తర్వాత ఆ ఖాతాలను ఉపయోగించి మోసాల ద్వారా వచ్చిన డబ్బును బదిలీ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇతరుల పేర్లపై ఉన్న ఖాతాలను ఉపయోగించడం ద్వారా అసలు నేరస్థుల వివ రాలు, డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయా లను దాచేందుకు గ్యాంగ్ ప్రయత్నించింది. దుబా య్ పోలీసుల క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ విభాగం నిఘా, దర్యాప్తు ద్వారా ఈ నెట్‌వర్క్‌ను గుర్తించి, గ్యాంగ్ సభ్యులను అరెస్ట్ చేసింది. పోలీసుల హె చ్చరిక: డబ్బుల ఆశతో మీ పేరుపై బ్యాంక్ ఖాతా లేదా డిజిటల్ వాలెట్ తెరిచి ఇతరులకు అప్పగిం చవద్దు. మీ ఖాతా మోసాలకు లేదా మనీలాండ రింగ్‌కు ఉపయోగిస్తే మీకూ చట్టపరమైన సమస్య లు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇలాంటి అను మానాస్పద ఆఫర్లు వస్తే ఐబిఖ్నఃఅ ౹ాశీశ్రీఅఎవ వజతీఅఎవ ప్లాట్‌ఫామ్, ౹ాశీశ్రీఅఎవ జుఎవ లేదా 901 నంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

స్టాంప్స్ అండ్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంత్‌కు తప్పిన ప్రమాదం

కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తుండగా కారు స్కూల్ వ్యాన్‌కు ఢీ



వెబ్ డెస్క్, బతుకమ్మ : సీనియర్ ఐఏఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తన కుటుంబ సభ్యులతో దైవదర్శనానికి వెళు న్నకారులో ఎదురుగా వస్తున్న స్కూల్ వ్యాన్ ను ఢీకొట్టింది. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూర్ జిల్లాలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. తెలంగాణ రెవెన్యూ,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్స్ పెక్టర్ జనరల్ (ఐజీ), సీనియర్ ఐఏఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. కుటుంబ సభ్యులతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో శ్రీశైలం మల్లన్న దర్శనానికి బయలుదేరారు. మార్గమధ్యలో నెల్లూర్ జిల్లా చాపరాళ్ళపల్లి సమీపంలోకి రాగానే కలెక్టర్ ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న ఒక స్కూల్ వ్యాన్ ను బలంగా ఢీకొట్టింది. రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ ఘటనలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతోపాటు కారులో ఉన్న ఆయన కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వారిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రాజీవ్ గాంధీ హనుమంతు కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ కు ఫోన్ చేసి ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి బాన్సువాడ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు

ఏఈ సంతోష్ కుమార్



బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ పట్టణం లోని సబ్‌స్టేషన్‌లో సోమవారం నుంచి విద్యుత్ వ్యవస్థకు సంబంధించిన మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు బాన్సువాడ టౌన్ ఏఈ సంతోష్ కుమార్ తెలిపారు. మరమ్మత్తు పనుల సమ యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండేందుకు సమీపంలోని మరో సబ్‌స్టేషన్ నుంచి బాన్సువాడ సబ్‌స్టేషన్ పరిధి లోని అన్ని ఫీడర్లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అయినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేదా వోల్టేజ్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. వినియో గదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. విద్యుత్ వ్యవస్థను మరింత పటిష్టం చేసి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే మరమ్మత్తు పనుల ప్రధాన లక్ష్యమని ఏఈ సంతోష్ కుమార్ తెలిపారు.

కుండ నవీన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



ఏర్గట్ల,బతుకమ్మ;తోర్తి గ్రామ మాజీ సర్పంచ్ కుండ నవీన్ అనా రోగ్యంతో ఉన్న విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వార తెలిసి మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ కుండ నవీన్ ను పరామర్శించి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని ఓదార్చ డం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏర్గట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం, ఏర్గట్ల మాజీ జెడ్పీటిసి గుల్లే రాజేశ్వర్,సర్పంచ్ కొలిపాక ఉపేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ డాక్టర్ మధు, మాజీ సర్పంచ్ ఆకుల రాజారెడ్డి,మాదం నరసయ్య,తొర్తి మాజీ ఉపసర్పంచ్ తాహెర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు గంగాధర్,వేషాల నర్సరెడ్డి, సల్ల రాజే శ్వర్,దోన్ పాల్ భూమన్న,సుదర్శన్, అజ్మత్,ఈశ్వర్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల సహకారంతో ఎస్సీ, పద్మశాలి సంఘాలకు నిధులు మంజూరు

ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలి,ఎస్సీ మాదిగ సంఘ సభ్యులు

ఏర్గట్ల,బతుకమ్మ; ఏర్గట్ల మండల కేంద్రంలోని ఎస్సీ మాదిగ సంఘ కమ్యూనిటీ, సంఘానికి అలాగే పద్మశాలి కమ్యూనిటీ సంఘానికి నిధులు అవసరం ఉన్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వార మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం తో వెంటనే ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి నిధుల నుండి పద్మశాలి సంఘానికి 4లక్షల 50 వేలు,ఎస్సీ మాదిగ కమ్యూనిటీ సంఘానికి 3 లక్షల 50 వేల రూపాయలు మంజూరు ఇప్పించడం జరిగింది. ఇట్టి పనులను స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక పద్మశాలి సంఘ సభ్యులతో మరియు ఎస్సీ మాదిగ కమ్యూనిటీ సంఘ సభ్యులతో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఇట్టి సందర్భంలో స్థానిక పద్మశాలి,ఎస్సీ మాదిగ కమ్యూనిటీ 2 సంఘల సభ్యులు మాట్లాడుతూ ఇట్టి నిధులు మంజూరుకు సహకరించిన మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి స్థానిక సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఏర్గట్ల గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణానందం,మాజీ ఎంపీటీసీ డాక్టర్ మధు, ఏర్గట్ల గ్రామ సొసైటీ మాజీ అధ్యక్షుడు నేరళ్ల లింగారెడ్డి, ఏర్గట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవుడు నరసయ్య,ఈరపట్నం నరేష్,బద్దం ప్రభాకర్,నేరెళ్ల నరేందర్,గడ్డం మోహన్, సంగేశీ ఆనంద్,అట్ల పోచయ్య,సున్నపు నడిపి గంగయ్య,పద్మశాలి, ఎస్సీ మాదిగ కమ్యూనిటీ సంఘ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం..



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ గ్రామ శివారులోని చెరువులో ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. చెరువు కట్ట పై సైకిల్ కూడా నిలిపి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని జాలరుల సహాయంతో వెలికితీశారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఇంచార్జ్ ఎస్సై ఎల్. రామ్ తెలిపారు.

తాగునీటికి కటకట

బిగంగారం తండాలో నీటి కొరత వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలు

బహిష్కరించుకోని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి

ఇందల్వాయి,బతుకమ్మ ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా పంచాయతీ పరిధిలో త్రాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు, త్రాగునీటి సరఫరా కోసం పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ను సర్పంచ్ సంగీత ను సంప్రదించినప్పటికీ సమస్య పరిష్కారం కోసం కనీస చర్యలు తీసుకోవడం లేదని గంగారం తండాకు చెందిన పలువురు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, ఉదయం ఏడు గంటలకు మిషన్ భగీరథ నీరు వస్తుండగా కేవలం 2 బిందెల నీరు మాత్రమే రావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణమే సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు సమస్య కోసం తెలిపినప్పటికీ నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తున్నారని అదే గ్రామానికి చెందిన పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, సర్పంచ్ సంగీత గంగారం తండా లో నివాసం ఉండడం లేదని ఆమెకు సమస్య విన్నవిస్తే ఎలా తెలుస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు, భర్త సివిల్ ఇంజనీర్ కాగా గంగారం తాండకు సంబంధించినటువంటి ప్రభుత్వ కాంట్రాక్టు పనులతో పాటు ప్రైవేట్ బిల్డింగుల మ్యాపులను తయారు చేయడంలో బిజీగా ఉంటున్నారని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, పైగా మౌలిక వసతుల కల్పన కోసం ట్యాక్స్ చెల్లించకపోతే మౌలిక వసతులు కల్పించే సమస్య లేదని సర్పంచ్ భర్త జరుపల దిలీప్ కుమార్ పలువురిని హెచ్చరిస్తున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మౌలిక వసతుల కల్పనలో ఏలాంటి షరతులు లేకుండా కల్పించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ బాధ్యత సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కి లేకపోవడంపై గంగారం తండా కు చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులపై ఉన్న శ్రద్ధ ప్రజల అవసరాల కోసం లేదని పలువురు గంగారం తండా కు చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు

రైతులకు నిజాంసాగర్ నీటిని పుష్కలంగా అందించాలి...

- రైతులను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం..

- ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతుల పంటలకు నిజాంసాగర్ నుండి పుష్కలంగా నీటిని విడుదల చేయాలని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. రబి పంటల సాగు కోసం రైతులకు నిజాంసాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలని, 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఆయన డిమాండ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో పంటలు పండినట్లయితే ఇక్కడి రైతులకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తుందని అన్నారు. వరి సాగు తప్ప ఇక్కడ ఇతర పంటలకు భూమి అనుకూలంగా లేదన్నారు. కావున నిజాంసాగర్ ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు ఉందని, గతంలో 6 టీఎంసీల నీళ్లు ఉన్న సందర్భంలో కూడా నీటిని విడుదల చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వర్ని ప్రాంతంలో మిగిలిపోయిన వరి ధాన్యాన్ని కూడా తక్షణమే ప్రభుత్వం క్వింటాలుకు 3,700 చొప్పున కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని ఆయన



ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రవి కిరణ్, దౌర్ సాయిలు, తెల్ల రవి కుమార్, సూదం నవీన్, గంగప్ప, వంజరి సుమన్, పార్వతి ప్రవీణ్, సురేష్ పటేల్, సిరిగిరి శేఖర్, కోటగిరి, పోతంగల్, రుద్రూర్ మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి అండగా ప్రజా ప్రభుత్వం

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



జుక్కల్, బతుకమ్మ : ప్రజా ప్రభుత్వం పేద,బడుగు,బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలుస్తూ సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు అన్నారు. ఆదివారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని సొసైటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంక్షేమ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు మాట్లాడుతూ ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు, ప్రతి పేద కుటుంబానికి భరోసా, ప్రతి ఇంటా సంతోషం ఇదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కాంగ్రెస్ టౌన్ కార్యవర్గానికి సన్మానించిన ముత్యాల



భీమ్ గల్,బతుకమ్మ : నూతనంగా ఎన్నికైన భీమ్ గల్ టౌన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పర్వ అనంత్ రావుతో పాటు కార్యవర్గ సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్లుగా ఎన్నికైన మీసాల నవీన్, నాగ భూషణం, సాయిబాబా, టౌన్ జనరల్ సెక్రెటరీలుగా చంద్రం, కాపు కుమ్మరి హరీష్, టౌన్ మహిళా సెక్రటరీ నల్లూరి గంగమణి, టౌన్ సెక్రటరీలుగా సిర్నూ కళ్యాణ్, నాగేష్, టౌన్ మైనార్టీ సెక్రటరీ రఫిక్ దుబాయ్, టౌన్ ట్రెజరర్ బార్ల మోహన్ తదితరులను ముత్యాల సునీల్ కుమార్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేశాం..!

- ఎమ్మెల్యే

మద్నూర్ మండలానికి 575 చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

మద్నూర్, బతుకమ్మ : మద్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నూతన చేయూత పెన్షన్లు పంపిణీ చేశారు. మద్నూర్ మండలానికి 575 చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ మంజూరు చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పాలన కంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు దాష్ట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నూతన చేయూత పెన్షన్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల వారికీ సమానిత స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు అజిమ్ లాల, మండల పార్టీ





అధ్యక్షుడు దరన్వర్ సాయిలు, సర్పంచ్ ఉష సంతోష్ మేప్రీ, ఉప సర్పంచ్ వాటనల్ వార్ రమేష్, పంచాయతీ సెక్రెటరీ సందీప్, నాయబ్ తహసీల్దార్ ఖాలేఢ్, ఎంపీడీఓ సాయన్న, సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మండ్లు, మీర్‌ప్రావూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, మండల ప్రజాప్రతినిధులు, వేయకులు పాల్గొన్నారు.

శ్రద్ధానందుడి జీవితం ఎంతో ఆదర్శం

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : స్వామి శ్రద్ధానందుడి జీవితం అందరికీ ఆదర్శమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. స్వామి శ్రద్ధానందుడు స్వయంగా రచించిన " కళ్యాణ మార్గ పతికుడు " గ్రంధాన్ని తెలుగు అనువాద పుస్తకాన్ని ఆదివారం నగరంలోని ఆర్యసమాజంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వామి దయానంద సరస్వతి ప్రభావంతో ఆర్య సమాజంలో చేరి అనేక సంస్కరణలను చేపట్టారని తెలిపారు. తన జీవితాన్ని దేశం ధర్మం సమాజ సేవకు అంకితం చేశారని గుర్తు చేశారు. ప్రధానంగా హిందూ సమాజ ఐక్యతకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల్లో జాతీయ చైతన్యం, స్వాభిమానం పెంపొందించారన్నారు. స్వామి శ్రద్ధానందుని స్ఫూర్తిగా తీసుకొని ఇందూరులో శ్రద్ధానంద్ గంజ్ గా నామకరణం చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. అలాగే పుస్తకాన్ని తెలుగులో అనువాదం చేసిన మర్రి కృష్ణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షులు శ్రావణ్, మంత్రి తిరుమల శ్రీనివాస్, ఆచార్య ప్రణవ కుమార్, పండిత వేద మిత్ర పాల్గొన్నారు.

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్

యూనియన్ కార్యవర్గం ఎన్నిక



భీమ్ గల్, బతుకమ్మ : భీమ్ గల్ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ యూనియన్ నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఆదివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అవుట్ సోర్సింగ్ యూనియన్ మీటింగ్ ను నిర్వహించి యూనియన్ సభ్యుల సమక్షంలో. యూనియన్ నూతన కార్యావర్గ ఎన్నికను నిర్వహించారు. ఈ ఏకగ్రీవ ఎన్నికలో యూనియన్ అధ్యక్షుడిగా గుర్రం విజయ్, ఉపాధ్యక్షులుగా పత్రి బాల, బచ్చలవారి భాగవ్వ, పత్రి సాయమ్మ , ప్రధాన కార్యదర్శిగా బేల్దారి భూమన్న. కాకి కిషన్ లు కోశాధికారిగా బచ్చలవారి కాళిదాస్, సలహాదారులుగా సున్నపు ఓంకార్, నవీన్, విజయ, విశ్వనాథ్, రాజారాం, ప్రవీణ్, పోసాని, చెప్పల లక్ష్మీలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు యూనియన్ అభివృద్ధికి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమానికి ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు, వారి హక్కుల సాధనకు సమిష్టిగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ మీటింగ్ లో యూనియన్ సభ్యులు, హరీష్. రఘు. దివ్య. మనోహర్. భాస్కర్. మధు. దశ..సునీత. కాకి తార. మహేందర్ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

భిక్కనూరు సొసైటీ చైర్మన్ గా రాజబాబు గౌడ్‌కు నియామక పత్రం అందజేత

భిక్కనూరు, బతుకమ్మ : భిక్కనూరు సొసైటీ చైర్మన్ గా నియామకమైన రాజబాబు గౌడ్, 12 మంది సభ్యులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాలకవర్గం సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సొసైటీ, రైతుల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, భిక్కనూర్ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, నాయకులు ప్రజాప్రతినిధులు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

